
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 1 ఫిబ్రవరి 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





రైల్వే ప్రాజెక్టులు సాగుతున్నాయి..!

శిలాఫలకాలకు దిక్కులేదు - దశాబ్దాలుగా మూలనే..

రైల్వే ప్రాజెక్టులు జిల్లాలో కొన సాగు తున్నాయి. దశాబ్దాలుగా అతిగతి లేకుండా మూలనపడి దుతున్నాయి. ప్రతిపాది పాత ప్రాజెక్టులు రూపు దిద్దుకుంటాయని, కొత్త ప్రాజెక్టులు వస్తాయని ఆశపడి తున్నా జిల్లా ప్రజలకు నిరాశే మిగులు తోంది. నేడు కేంద్ర బడ్జెట్ ఈ బడ్జెట్‌లోనైనా ప్రజల కోరిక తీరుతుందా అనే అనుమానం నెలకొంది. 2023- 24 బడ్జెట్‌లోనైనా నిధులు కేటాయిస్తారా ?షరా మామూలేనా? నేడు బడ్జెట్‌పైనే ఆశక్తి నెలకొంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

2023-24 బడ్జెట్ సమావేశాలు నేడు నిర్వహించనున్నారు. ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు, అనేక విషయాల్లో కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా సాధారణ, మధ్య తరగతి ప్రజలు అవస్థలు పడు తున్నారు. ఈ బడ్జెటైనా జన రంజకంగా ఉంటుందా అని చూస్తున్నారు. మోడీ ప్రభుత్వం రెండు సార్లు అధికారంలోకి వచ్చాక ఇది చివరి బడ్జెట్ ఇప్పటి వరకు ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసిన ఈ బడ్జెట్ అయినా రానున్న ఎన్నికల, ప్రజల ఇబ్బం దులను దృష్టిలో పెట్టుకొని తీసుకోస్తారా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రైల్వే బడ్జెట్ విషయంలోనూ ప్రజల్లో ఆసక్తి నెలకొంది. దశాబ్దాలుగా రైల్వే ప్రాజెక్టులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం 2015లో కేంద్ర రైల్వే మంత్రి పియూష్ గోయల్ రూ.103 కోట్లతో శంకుస్థాపన చేశారు. దేశంలోని రైల్వే స్టేషన్ల ఆధునీకరణ కోసం తొలి రైల్వే స్టేషన్‌గా నెల్లూరును ఎంపిక చేసుకున్నారు.అప్పటి ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ప్రోత్సా హంతో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. నెల్లూరు తూర్పు, పడమర స్టేషన్ ఆధునీకరించడం, హోటళ్లు, షాపింగ్ కాంపెక్స్, సినిమా హాళ్లు ఇలా అనేక సంస్థలతో నూతన హంగులతో దీనిని నిర్మించాలని ఉంది. రూ. 103 కోట్లతో దీనిని నిర్మించడానికి ఏడేళ్ల క్రితం శంకుస్థాపన చేసినా ఇప్పటి వరకు ఒక్క పని ప్రారంభించలేదు. బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు జరగలేదు. ఈ బడ్జెట్‌లోనైనా ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం నిధులు కేటాయిస్తారని ఆశిస్తున్నారు. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే పనులు సాగుతున్నాయి. ఇప్పటికే జిల్లాలోని పలు మండలాల్లో భూసేకరణ పూర్తిచేశారు. ఈ ప్రాజెక్టు దాదాపు మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. ఇది పూర్తయితే మెట్ట ప్రాంతాల్లోని రైతులు, ప్రజలు, వ్యాపారులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ప్రతి బడ్జెట్‌లోనూ కొద్దిగా నిధులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఈ బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు వస్తే త్వరలో ఈ రైల్వే నూతన లైన్ జిల్లా ప్రజలకు



నెల్లూరు రైల్వేస్టేషన్(నమూనా)

అందుబాటులోకి వస్తుంది. బిట్రగుంట లోకోషెడ్ విషయంలోనూ 30 సంవత్సరాలుగా మాటలకే పరిమితం అవుతున్నారు. మమతా బెనర్జీ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలోనే హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక్క రూపాయి నిధులు ఖర్చులేదు. కేవలం ప్రతిపాదనల వరకే పరిమితమైంది. లోకోషెడ్ వస్తే జిల్లా ఎంతో అభివృద్ధి సాధిస్తుంది. గూడూరు -దుగరాజు పట్నం పోర్టు వరకు కొత్త రైల్వే లైన్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ సేకరణ కోసం రూ.50 కోట్లు ఇచ్చింది.ఆటు తరువాత దుగరాజపట్నం పోర్టును కేంద్రం పక్కనపెట్టింది. పోర్టు రాకపోయినా ఈ ప్రాంతంలోని ప్రజలకు కనీసం ప్రయాణ సదూరమైనా వస్తుందని భావిస్తున్నారు. కేవలం 35 కిలో మీటర్ల నూతన రైల్వే మార్గం వస్తే గూడూరు డివిజన్ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో రైల్వే ప్రాజె క్టులకు నిధులు కేటాయిస్తే జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది.

వైసిపిలో పెను 'తుపాన్'..!

వైసిపిలో పెను తుపాన్ కొనసాగుతోంది. వెంకటగిరి, నెల్లూరు రూరల్ ఎంఎల్ఎలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వైసిపి వీడడం దాదాపు ఖరారైంది. " నేను వైసిపిలో అవమానాలు పడ్డాను. అనుమానాలు ఎదుర్కొంటున్నాను. ఇక ఇక్కడ ఉండలేను. 2024లో నెల్లూరు రూరల్‌లో టిడిపి నుంచి పోటీ చేస్తున్నా " అని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తమ అనుచరులు, పార్టీ నేతలతో చెప్పారు. " అన్నా మీరు ఏ నిర్ణయం తీసుకున్నా నేను మీతోనే ఉంటాం" అని కార్పొరేటర్లు, నేతలు, అనుచరులు స్పష్టం చేశారు. కోటంరెడ్డి టిడిపి గూటికి చేరడం దాదాపు ఖరారైంది. నెల్లూరు రూరల్ వైసిపి ఇన్‌ఛార్జ్‌ను ఎవరిని నియమించాలనే విషయంపై అధిష్టానం మల్లగుల్లాలు పడుతోంది. వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసులరెడ్డి నగరంలోని ఓ హోటల్‌లో తిష్టవేసి నేతలతో మాట్లాడుతున్నారు. కోటంరెడ్డి మళ్లీ వెనక్కి వచ్చే పరిస్థితి లేనందున ఏం చేయాలనే విషయంపై చర్చసాగుతోంది. వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి మరో తూటా పేల్చారు. వెంకటగిరిలో రాజ్యాంగేతర శక్తులు పాలిస్తున్నాయని, త్వరలో నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ఒక్కసారిగా వైసిపిలో నెలకొన్న ఈ తుపాను ఎంత నష్టం చేస్తుందో చూడాలి..ఏ మేరకు పార్టీలోని నేతలు, కార్యకర్తలను కాపాడుకుంటారో చూడాలి..

- 'టిడిపి'గూటికి కోటంరెడ్డి
- అదేబాటలో 'ఆనం' సన్నాహాలు
- హుటా హుటిన 'బాలినేని' రాక
- ముఖ్యనేతలతో మంతనాలు
- టిడిపిలోకి వెళ్లడానికే విమర్శలు -బాలినేని
- ఉత్కంఠ రేపుతోన్న జిల్లా రాజకీయం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపిలో ఉత్కంఠ సాగుతోంది. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్చిలో ఏదో జరుగు తుందని భావించగా వైసిపి అధిష్టానం దూకుడుతో కోటంరెడ్డి ఆ పార్టీని వీడదానికి సర్వం సిద్ధం చేసుకున్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రాష్ట్రంలోనే వైసిపిలో కీలకమైన వ్యక్తి. జగన్ నడిచిన తొలి తరం నేత. రెండుసార్లు ఎంఎల్ఎగా గెలిచిన ఆయన వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ, సాంస్కృతి, సామాజిక, విద్య, దైవ కార్యక్రమాలు నిర్వహించి తనకంటూ ప్రత్యేక అనుచరగణం ఏర్పాటు చేసుకున్నారు. గడప గడపకు ఎంఎల్ఎ కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా దానిని వైసిపి కార్యక్రమంగా నిర్వహించింది. గత కొంత కాలంగా వైసిపి అధిష్టానంలోని కొందరు వ్యక్తులు ఆయనకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. ఇప్పటికే ఐదు సర్వేలు నిర్వహించింది. మూడు సర్వే నివేదికలను కోటంరెడ్డికి వ్యతిరేకంగా తయారు చేయించారు. తన వెనుక ఏదో జరుగుతుందని పసిగట్టిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన రాజకీయ చతురత ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, లోకేష్‌తో ఓ ప్రతికా ప్రతినిధి సమక్షంలో మంతనాలు జరిగినట్లు తెలు స్తోంది. తనకు పార్టీ టికెట్ రానివ్వకుండా కొందరు



కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ,ఎంఎల్ఎ



ఆనం రామనారాయణరెడ్డి ఎంఎల్ఎ

ప్రయత్నాలు చేస్తున్నారని పసికట్టిన ఆయన తన రాజకీయ భవిష్యత్తు గురించి అనుచరులతో మాట్లాడుతూ వస్తున్నారు. ఈ క్రమంలోనే గత నెలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోటం రెడ్డిని శ్రీధర్‌రెడ్డిని ప్రత్యేకంగా ఇంటికి పిలిచి మాట్లాడారు. నెల్లూరు రూరల్ నియోజ కవర్గంలో 22 శాతం ఓట్లు మెజార్టీతో కొనసాగుతున్నారని, 2024 ఎన్నికల్లో టికెట్ నీకేనని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన భరోసాతో కోటంరెడ్డి నియోజ కవర్గంలో మళ్లీ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించారు. ఇంతలో వైసిపిలోకి కొందరు నేతలు ఆయన ఫోన్‌ట్యాపింగ్‌లో పెట్టినట్లు సమాచారం అందుకున్న ఆయన గత కొంత కాలంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తన ఫోన్ వాడకుండా పిఎలు, డ్రైవర్లు, అనుచరుల ఫోన్లతో మాట్లాడుతూ వచ్చారు. తనను అవమానపర్చు తున్నారని గ్రహించిన ఆయన పార్టీ మారడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి ఇన్‌ఛార్జ్‌లను పెట్టడానికి సన్నాహాలు సాగుతున్నాయి. ఆది, సోమవారాల్లో కోటంరెడ్డి తన మనస్సులోని మాటలను అనుచరులు, పార్టీ కార్పొరేటర్లు,నేతలతో పంచుకున్నారు. 2024లో టిడిపి తరపున పోటీచేస్తానని చెప్పి, వారి సలహాలు అడిగారు. అందరూ ఆయన వెంటే ఉంటానని చెప్పడంతో ఇక పార్టీ మారడానికి సర్వం సిద్ధం చేసు కున్నారు. టిడిపి నేతలు ఈ పరిణామాలపై ఏం మాట్లాడడం లేదు. విషయం ముందుగానే టిడిపి నేత లకు తెలియడంతో ఏంజరుగుతుందో చూస్తున్నారు.

టిడిపిలోకి వెళ్లాలనే ఆరోపణలు..

ఇన్‌ఛార్జ్ బాలినేని శ్రీనివాసరెడ్డి

నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి టిడిపిలోకి వెళ్లడానికే ఇలాంటి అరోపణలు చేస్తున్నారని వైసిపి రీజియన్ కో-ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసలురెడ్డి అన్నారు. సోమవారం నెల్లూరు నగరంలో మీడియాతో మాట్లాడారు. శ్రీధర్‌రెడ్డి పార్టీ ఎంతో ప్రోత్సాహం ఇచ్చిందని, ఇప్పుడు టిడిపినేతలతో మాట్లాడుకొని వెళుతున్నారన్నారు. రెండు రోజుల్లో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ని నియమిస్తామన్నారు. జిల్లాలో అన్ని స్థానాలు వైసిపి గెలుచుకుంటుందని చెప్పారు. నియోజకవర్గంలో జరుగుతోన్న పరిణామాలపై వైసిపి అధిష్టానం హడావుడి మొదలు పెట్టింది. ఉదయం నుంచి జిల్లా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో మాట్లాడారు. ఇది మీడియా సృష్టేనని కాకాణి కొట్టిపారేశారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇంటికి వెళ్లి మాట్లాడారు. ఏం జరిగిందనే విష యాన్ని అడిగి తెలు సుకున్నారు. మధ్యాహ్నం రీజియన్ కో- ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసు లురెడ్డి హుటా హుటిగా నెల్లూరు చేరుకున్నారు. స్థానిక డిఆర్ ఉత్తమ్ హోటల్ పార్టీనేతలతో సమావేశ మయ్యారు. నెల్లూరు ఎంఎల్ఎ పి.అనిల్ కుమార్‌యాదవ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమాం ్యాదవ్ భేటి అయ్యారు. తరువాత ముఖ్యనేతలతో మాట్లాడి ఏం చేయాలని విషయం చర్చించనున్నారు. ఇక్కడ అందరి అభిప్రాయాలు తెలుసుకొని ముఖ్య మంత్రితో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకోనున్నారు.

వెంకటగిరిలో రాజ్యంగేతర పాలన

త్వరలో నిర్ణయం తీసుకుంటా : ఆనం

వెంకటగిరి నియోజకవర్గంలో రాజ్యాంగం ఖూనీ అవుతుందని ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డికి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తనను కలిసిన మీడియాతో ఆయన మాట్లాడారు. వెంకటగిరి ఎంఎల్ఎగా ఉన్న నన్ను కాదని, మరో వ్యక్తిని ప్రోత్సహిస్తున్నారని, రాజ్యాంగేతర శక్తిగా తయారు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో జరుగుతున్న విషయాలను మట్లాడానని, తనపై వైసిపి కక్ష సాధింపు చర్యలకు దిగుతుందన్నారు. గతంలో నక్సల్ ప్రాంతం కావడంతో కేంద్రం ఇంటిలిజెన్స్ నివేదిక ఆధారం 2 ప్లస్ 2 సెక్యూరిటీ ఇచ్చారని, టిడిపి అధికారంలోకి వచ్చాక దానిని కొనసాగించారని, ఇప్పుడు తన సెక్యూరిటీని తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా స్వామ్యయుతంగా ఎన్నికైన తనను పక్కన పెట్టి మరో వ్యక్తిగా ఎంఎల్ఎగా చూడడం రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. త్వరలో తన నిర్ణయం ప్రకటిస్తానని చెప్పారు. ఆయన టిడిపి వైపు అడుగులు వేస్తున్నారని తెలుస్తోంది.

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతులకు అనేక ప్రోత్సాహకాలు ఇస్తూ ఆదుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ కొన్ని పచ్చ పత్రికలు పనిగట్టుకొని అవాస్తవాలు ప్రచురిస్తున్నాయన్నారు. అందుకనే వాస్తవాలు వెల్లడించేందుకు మీడియా ముందుకు రావాల్సి వచ్చిందన్నారు. టిడిపి హయాంలో రాష్ట్రంలో కరువు విలయ తాండవం చేసిందన్నారు. యువగళం లో రైతుల గురించి మాట్లాడే లోకేష్ అసలు పంటలను గుర్తు పట్టగలడా అని లోకేష్ ను విమర్శించారు. ప్రభుత్వం ఎవరి ఫోన్ లు ట్యాపింగ్ చేయదని అవగాహన లోపం తప్ప, అలాంటి మాటలు నిజం కాదన్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పార్టీ మారతారని ఎక్కడా చెప్పలేదన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-రాపూరు : రాపూరుకు చెందిన బండి హరికష్ణ పంచాయతీ పరిధిలోని బిట్ -3 సచివాలయంలో గ్రేడ్ -6 సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమసేవ పురస్కారం అవార్డును, ప్రశంసాపత్రంను కలెక్టర్ చక్రధర్ బాబు,జిల్లా పంచాయతీ అధికారి చిరంజీవి ద్వారా అందుకున్నారు. ఈనేపథ్యంలో మంగళవారం రాపూరు సచివాలయంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బండి హరికష్ణను అభినందించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడారు.

మాతా శిశు మరణాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పెంచలయ్య ఆధ్వర్యంలో మాతా శిశు మరణాలపై సబ్‌కమిటీ సమావేశం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లాలో ఇప్పటి వరకు సంభవించిన ఒక మాతృమరణం, 10 శిశు మరణాలకు గల కారణాలపై కమిటీ సభ్యులతో కలిసి సమీక్షించారు. అనంతరం డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పెంచలయ్య మాట్లాడారు.అధికారులు పాల్గొన్నారు.

ఇసుక చోరీ కేసులో చర్యలు శూన్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ప్రజలకు పారదర్శక పరిపాలన అందిచడమే తమ ధ్యేయం అంటూ అధికార వైసిపి ఘంటాపథంగా చెబుతున్న విషయం విధితమే. ఎవరైతే ఈ సూక్తులు వల్లిస్తున్నారో వారే చట్టాన్ని తన పనిని చేసుకొనివ్వకుండా మోకాళ్లొడ్డు తున్న ఉదంతం ఇదీ. మండలం ఇస్కపాలెంలో జగనన్న గహ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న కాలనీలో నెల రోజుల కిందట సుమారు రూ. లక్ష విలువైన ఇసుక చోరీ జరిగిన విషయం తెలిసిందే. ఈ మేరకు హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ ముక్తార్ బాషా పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. దాంతో ఇసుక చోరీ ఘటనపై చర్యలకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. అధికార పార్టీ నేతలే ఈ ఉదంతానికి పాల్పడ్డారన్న ప్రచారం తెరపైకి రావడంతో గ్రామస్థులు ఉలిక్కి పడ్డారు. చర్యలు తీసుకోవడం లో వెనుకాడుతున్నారని చెబుతున్నారు.

పాఠశాల తరలింపు సరికాదు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : పేడూరులో ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల తరలింపు ప్రయత్నాన్ని విరమించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. స్కూల్ తరలింపు యత్నాన్ని నిరసిస్తూ మంగళవారం స్కూల్ వద్ద



విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులతో కలసి ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ పాఠశాలలో సుమారు 3వ తరగతి నుంచి నుంచి 8 వరకు 105 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. పాఠశాలను తరలించొద్దన్నారు. సిపిఎం నేతలులక్ష్మయ్య, వెంకట సుబ్బయ్య, శీనయ్య పాల్గొన్నారు.

నాటు సారా రహిత జిల్లాకు కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పరివర్తన 2.0 కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని కలెక్టర్ కెవిఎన్. చక్రధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బోగోలు మండలం కప్పరాళ్లతిప్ప గ్రామానికి చెందిన 17 నాటుసారా తయారీ కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనలో భాగంగా ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున 17 లక్షల రూపాయల మెగా చెక్కును అందజేశారు. ఎబ్ అధికారులు ఎస్ రవికుమార్, ఎస్ కష్ణ కిషోర్ రెడ్డి, కే శ్రీనివాసరావు, డి ఆర్ డి ఏ సిబ్బంది మస్తాన్, నాగమణి పాల్గొన్నారు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -వెంకటాచలం : సమాజంలో అన్ని వర్గాలను అక్కున చేర్చుకున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మంగళవారం సయాంత్రం మండలంలోని చవటపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రి కాకాణి నిర్వహిం చారు. ఎంపిపి మందా కవిత, మాజీ జెడ్‌పిటిసి మందల వెంకట శేషయ్య, కో ఆప్షన్ సభ్యుడు హుస్సేన్ మండల, వైసిపి నాయకులు ఎంపిపి సుస్మిత ఉన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

ప్రజాశక్తి-నెల్లూరు : సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించడంతో పాటు వివిధ సమస్యలపై వస్తున్న ధరఖాస్తులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం నగర కార్పొరేషన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలోని 54/4 సచివాలయాన్ని, జనార్ధన్ రెడ్డి కాలనీలోని 54/3 సచివాలయాన్ని కార్పొరేషన్ కమిషనర్ హరితతో కలిసి ఆయన తనిఖీ చేశారు.

త్వరలో గృహప్రవేశాలు

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి ఉగాది నాటికి గహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని కలెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్ బాబు, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నగర పరిధిలోని వెంకటేశ్వరపురం వద్ద అక్కచెరువు పాడు వద్ద జగనన్న కాలనీలలో చేపట్టిన ఇళ్ళ నిర్మాణాల పురోగతిని ఆయన పరిశీలించారుకార్పొరేషన్ కమీషనర్ హరిత, ఆర్.డి.ఓ మాలోల పాల్గొన్నారు.

మామిడి రైతులకు శిక్షణ

ప్రజాశక్తి -ఉలవపాడు : ఉలవపాడులో బుధవారం జరిగే రైతు శిక్షణా కార్యక్రమానికి ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మామిడి పంటలో పూత, పిందె దశలో తీసుకోవాల్సిన చర్యలను శాస్త్రవేత్తలు వివరిస్తారన్నారు. ఉద్యాన శాఖ నెల్లూరు కేంద్ర వ్యవసాయ సంఘం, రైతు స్ఫూర్తి ఎఫ్‌పిఒ సహకారంతో ఉద్యాన రైతులకు శిక్షణ నిర్వహిస్తున్నారన్నారు.

ప్రజల విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం :టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందజేయలేక, రైతుకు గిట్టుబాటు ధరలు కల్పించలేని స్థితికి వైసిపి ప్రభుత్వం చేరుకున్న నేపథ్యంలో ప్రభుత్వ పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్యలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. గున్నయ్య, పెంచల నాయుడు, జాఫర్ షరీఫ్, భూలక్ష్మి, సాబీర్ ఖాన్, జలదంకి సుధాకర్, కనపర్తి గంగాధర్, మాతంగి కష్ణ, రమేష్ చౌదరి, ఈదర శ్రీనివాసులు, శ్రీనివాస్ యాదవ్, అల్లా బక్షు, ఉప్పు భాస్కర్, అస్లాం, ఇజ్రాయిల్, సురేంద్ర, సుభహాన్, రమణయ్య నాయుడు పాల్గొన్నారు

ఉపాధ్యాయులను భయాందోళనకు గురిచేయొద్దు

పిడిఎఫ్ ఎంఎల్‌సి పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : విధి నిర్వహణలో భాగంగా పాఠశాలలను సందర్శించిన సమయంలో సలహాలు, సూచనలు చేయాల్సింది పోయి ఉపాధ్యాయులను తీవ్ర భయాందోళనలకు గురిచేయడం దారుణమని తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. బైజూసు ద్వారా పాఠాలు తానే చెప్తానని.. అది చాలు అని ప్రగల్భాలు పలకడం శోచనీయమ న్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని మొత్తం బైజుస్‌కు అప్పజెప్పి ప్రభుత్వం పూర్తిగా వైదొలేగేలా ఉన్నాయన్నారు. ప్రజల్లో ఉపాధ్యా యులను చులకన చేసి మాట్లాడి తానే గొప్ప అనుకోవడం అనే ఈ ధోరణి మంచిది కాదన్నారు. విద్యార్థుల



కు సకాలంలో పుస్తకాలు అందించడం చేతగాని తనాన్ని ఉపాధ్యాయుల మీదకు నెట్టి అధికారులు జులుం ప్రదర్శిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 50,000 కు పైగా ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి.3,4,5 తరగతులను హైస్కూల్లో కలిపి వారికి తగినన్ని గదులు లేక, ఉపాధ్యాయులను సరిగా ఇవ్వక వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. నాడు-నేడు పనులు నత్తనడకన సాగు తున్నాయన్నారు. అనేక చోట్ల రూములు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పిల్లలు ఉన్నచోట ఉపాధ్యాయులను భర్తీ చెయ్యకుండా,సబ్జెక్ట్ టీచర్ పోస్టులు భర్తీ చెయ్యకుండా సర్దుబాటు అనే కొత్త విధానం అమల్లోకి తెచ్చి ఉపాధ్యాయుల శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి పిచ్చి పిచ్చి ప్రచార కార్యక్రమం మానుకొక పోతే ఉపాధ్యాయ వర్గం నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవలసి వస్తోందన్నారు. ఉన్నత స్థాయి అధికారి తన స్థాయి మరిచి మాట్లాడిన మాటలు, ఉపాధ్యాయులను కించపరుస్తూ మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవా లన్నారు. విద్యాశాఖ గౌరవాన్ని పెంచి మీ గౌరవాన్ని పెంచుకోవాలని హితవు పలికారు.

'కోసూరు' పోరాటం మరువలేనిది..

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు : జిల్లాలో గౌడ కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కోసూరు గోవిందయ్య చేసిన పోరాటాలు మరువ లేనివని గౌడ కల్లు గీత పారిశ్రామిక సంగం జిల్లా అధ్యక్షులు తోట ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళ వారం మండలం నరుకూరులో గోవిందయ్య సంస్మరణ సభ జరిగింది. ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డాక్టర్ సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ముత్యం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల రామకష్ణ గౌడ్, జై గౌడ్ ఉద్యమ జిల్లా అధ్యక్షులు మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, మన్నెం చిరంజీవి గౌడ్ ఉన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : అంకమ్మ తల్లి ఆలయం పునర్నిర్మాణం కోసం ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి కృషి చేస్తున్నారు. మంగళవారం కళ్లే వీ భాస్కర్ భార్య పద్మావతి కుమారుడు అనంతకష్ణ కోడలు కౌసల్య ఆలయ నిర్మాణానికి రూ. 30,295లు, సువర్ణ యంత్రానికి రూ.5716లు విరాళంగా ఎంఎల్ఎ సమక్షంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. ఆవుల మాధవరావు, కొండపి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణ సమీపంలోని మహదేవపురం జంక్షన్ వద్ద ప్రమాదాలు ఎక్కువవుతున్నాయనే ఉద్దేశ్యంతో ఆ ప్రాంతాన్ని మంగళ వారం అధికారుల బృదం పరిశీలించింది. రోడ్డు ప్రమాదాలను ఎలా నివారించాలనే విషయంపై వారు చర్చించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, బ్రేక్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫీ, కందుకూరు సిఐ వెంకట్రావు ఉన్నారు.

గుండె పోటుతో డిప్యూటీ డిఇఒ మృతి

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు డిప్యూటీ డిఇఒగా బాధ్యతలు నిర్వహిస్తున్న పి వెంకటేశ్వర్లు సోమవారం అర్ధరాత్రి గుండెపోటుతో మరణించారు. గత కొంతకాలంగా ఆయన కందుకూరు డిప్యూటీ డిఇఒగా బాధ్యతలు నిర్వహి స్తున్నారు. ఒంగోలులో ఆయన నివాసం ఉంటున్న గృహంలో సోమవారం రాత్రి గుండె పోటు రావడంతో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెంది నట్లు తెలిసింది. గతంలో కొండపి మండలంలో సీనియర్ ఉపాధ్యా యులుగా, ఎంఇఒగా, హెచ్ఎంగా సుదీర్ఘ కాలం పనిచేసి ప్రస్తుతం కంద కూరు డిప్యూటీ డిఇఒగా ఉద్యోగం చేస్తున్నారు. వీరి స్వస్థలం గుంటూరు జిల్లా ఆరేపల్లి. భౌతికఖాయాన్ని మంగళవారం ఉదయం వారి కుటుంబ సభ్యులు స్వగ్రామానికి తీసుకువెళ్లారు.

పేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుద్దాం.. వారి కళ్లలో ఆనందాన్ని చూద్దాం.. అనే నినాదంతో శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు తల్లి కీర్తిశేషులు రవ్వా హనుమాయమ్మ వర్ధంతి సందర్భంగా వారి సహకారంతో పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే నిరాశ్రయులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. మార్కెట్ యార్డు గోడ పక్కన నివసిస్తున్న పేద పిల్లలకు నూతన వస్త్రాలు అందజేశారు. శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, ఇన్నమూరి శ్రీనివాసులు, చీదెళ్ల క్రష్ణ, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు పాల్గొన్నారు.

సాహస యాత్రికురాలికి అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రపంచంలో మహిళలకు భారత దేశం సురక్షితమైన దేశం అనే విషయాన్ని దేశ వ్యాప్తంగా తన సైకిల్ యాత్ర ద్వారా ప్రపంచానికి నిరూపించే ప్రయత్నం చేస్తూ నగరానికి చేరుకుంది. ఆల్ ఇండియా సైకిల్ టూరిస్ట్ ఆషా మాల్వియను మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు ఘనంగా సన్మానించారు. ఆమెను అభినందించారు. ఎస్‌పి విజయరావు కూడా అభినందనలు తెలిపారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి -పొదలకూరు : కర్నూలు జిల్లాలో ఈనెల 29,30,31 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూలేమ్స్ అండర్-17 రగ్బీ పోటీల్లో జిల్లా బాలబాలికల కాంస్య పతకాలు సాధించారు. ఆ క్రీడాకారులను ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్, శిక్షకులు పి.రమేష్, వంశీకష్ణలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

భూములు ఆక్రమించినవారిపై చర్యలు తీసుకోవాలి

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి -కందుకూరు : గుడ్లూరు మండలం చిన్నలాటరీ గ్రామంలో గిరిజన భూములను ఆక్రమించిన చల్లా మాల్యాద్రిపై చర్య తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా జరిగింది. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంటేనపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడారు. గిరిజనులు సాగు చేస్తున్నా ప్రభుత్వ భూములను ఆ గ్రామ భూస్వామి చల్లా మాల్యాద్రి ఆక్రమించి, వారిపై కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతు న్నారన్నారు. వెంటనే అతనిపై చర్యలు తీసు కోవాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పూర్వం నుంచి సర్వే నెంబర్ 769లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ



భూములను సాగుచేసుకుని జీవిస్తున్నారన్నారు. గిరిజనులను భూమి నుంచి వెళ్లగొట్టి, ఆక్రమించు కుంటే, అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. అనంతరం ఎఒకి వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిఎం రాయుడు, గిరిజనులు కోమరగిరి మాలకొండయ్య, నారాయణమ్మ, పర్వతాలు ,వెంకాయమ్మ, సుజాత ,సలోని, అంకమ్మ, హైమావతి పాల్గొన్నారు. తర్వాత గుడ్లూరు తహశీల్దార్ రమేశ్‌కు కూడా వినిపత్రం అందజేశారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి : ఇంటూరి

ప్రజాశక్తి -కందుకూరు : క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో పట్టణంలోని క్రికెట్ టీమ్‌కు కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు చేయూతనందించారు. పట్టణంలోని 7వ వార్డుకు చెందిన సంతోష్‌నగర్ డైనమిక్ క్రికె టీమ్ స్థానిక ప్రభుత్వ బాలుర హైస్కూల్లో నిర్వహిస్తున్న కెపిఎల్ -2 క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటుంది. టీమ్ ఆటగాళ్లు, స్థానిక నాయకుల ద్వారా ఇంటూరి నాగేశ్వరరావును కలిసి తమకు సాయం చేయాలని కోరారు. స్పందించిన నాగేశ్వరరావు క్రికెట్ కిట్‌తోపాటు ఇతర వసతులు



కల్పిస్తానని హామీ ఇచ్చారు. వార్డు నాయకుల ద్వారా రూ. 20వేలను మంగళవారం క్రికెట్ కెప్టెన్ మాజీద్, ఆర్గనైజర్ జహీర్‌లకు అందేలా ఏర్పాటు చేశారు. 7వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్, నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి షేక్ రూబీ, నియోజవర్గ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఉన్నారు.

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి...

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని కరేడు పంచాయతీలోని కత్తికోటయ్య సంఘంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. స్థానిక సమస్యలు తెలుసుకోవడంతో పాటు రాష్ట్రంలో జగన్ రెడ్డి పరిపాలన వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీ బోగస్ పథకాలని, కేవలం 20 శాతం మందికే పథకాలు అమలు చేస్తూ లబ్ధి దారులను మోసం చేస్తున్నారన్నారు. మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా ప్రసాదు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు కత్తి పద్మ, స్థానిక నాయకులు కత్తి శ్రీహరి, కత్తి కొండయ్య, కత్తి లక్ష్మి కుమారి, కత్తి శ్రీనివాసులు, వసుంధర, నంబూరి సుబ్బారావు, కత్తి వెంకటేశ్వర్లు, మండల నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు ఉన్నారు.

కుష్టు నివారణపై అవగాహన

ప్రజాశక్తి-సీతారామపురం : జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య కేంద్రం సిబ్బంది కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ స్నేహ మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని గ్రామాల్లో ప్రతి పాఠశాల విద్యార్థులకు రెండు వారాల పాటు కుష్టు వ్యాధి గురించి, కుష్టు వ్యాధి లక్షణాలు, కుష్టు వ్యాధిని గుర్తించడం, కుష్టు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తామన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒ, బి.మంజుల, ఎంపిహెచ్ఇఒ, ఎస్‌కె.అబ్దుల్‌మజీద్, హెల్త్ అసిస్టెంట్లు ఓంకారం శేఖర్‌రాజు, తిరుపాల్ రెడ్డి, దుగ్గిరెడ్డి, ఎఎన్ఎంలు కె.వెంచమ్మ, రత్నమ్మ, ఆశా కార్యకర్తలున్నారు.

బియ్యం వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కప్పరాళ్ళ తిప్ప గ్రామం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం మధ్యాహ్న భోజనానికి కావాల్సిన 250కేజీలు బియ్యాన్ని కాంగ్రెస్ సతీష్ నాయుడు సహకారంతో కాంగ్రెస్ సతీష్‌నాయుడు యువసైన్యం ద్వారా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవకుడు సీనియర్ కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, అక్షయ ఉమెన్ అసోసియేషన్ అధ్యక్షురాలు గూనాల.బాల్లెజ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల, పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఎక్కువ శాతం ఆర్థికంగా లేనివారిగా ఉంటారని, వారు ఆర్థిక ఇబ్బందులతో విద్యకు దూరం కాకూడదన్న సదుద్దేశంతో కాంగ్రెస్ సతీష్‌నాయుడు ఏడాది పొడవునా భోజన వసతి కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. దాతలు ముందుకు వచ్చి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అండగా ఉండి విద్యకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తే ఎంతోమంది మేధావులను తయారు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల.వెంకటపతి, జయంపు.కనకయ్య, పి.ప్రత్యూష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో ప్రవేశం గడువు పొడిగింపు

ప్రజాశక్తి-మర్రిపాడు : కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 2023-24 సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలియజేశారు. పూర్తి చేసిన దరఖాస్తులను పంపడానికి ఫిబ్రవరి 8వరకు గడువు పొడిగించామన్నారు. పరీక్షలు ఏప్రిల్ 29న జరుగుతాయన్నారు.

రహదారి భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి-కావలి : రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా మంగళవారం కావలి డి.ఎస్.పి. వెంకటరమణ ఆధ్వర్యంలో, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుందరరావు నాయకత్వంలో పోలీస్ అధికారులు, రహదారి భద్రతా సిబ్బందితో కావలి ట్రంక్ రోడ్డుపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అగ్రభాగాన కావలి ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, ఆర్.డి.ఒ. ఎ.కె. శీనా నాయక్, డి.ఎస్.పి. వెంకటరమణ, ఆర్.టి.ఒ. సుందర్రావులు హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహనాలు నడుపుతూ పాల్గొన్నారు. ఈ ర్యాలీ పెండెం సోడా ఫ్యాక్టరీ సెంటర్ నుండి బయల్దేరి బి.పి.ఎస్. మీదుగా ఆర్.డి.ఒ. కార్యాలయం వరకు సాగింది.

పెన్షన్ పంపిణీని విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మండలంలో బుధవారం జరిగే పెన్షన్ పంపిణీని విజయవంతం చేయాలని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. మంగళవారం ఆయన ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం పెన్షన్లు 4950 ఒకటవ తారీఖున పంపిణీ అయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సంక్షేమ సహాయకులకు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైనా ఇబ్బందులు వస్తే తనకు తెలియజేస్తే తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

ఎంపిడిఒ పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : చెక్కనగిస కేంద్రం నిర్వాహకులు కొనుగోలు చేసిన యంత్రాలను ఎంపిడిఒ ఐజాక్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు రూ.10లక్షల విలువగల యంత్రాలను కొనుగోలు చేయడానికి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గ్రాంట్ ఇన్ ఎయిడ్ వడ్డీ నిధుల స్థానిక మైనారిటీ ఫుడ్ క్యాట్ కళాకారులకు అవసరమైన యంత్ర సామాగ్రిని కొనుగోలు కోసం రూ.10 లక్షలు మొత్తాన్ని చెల్లించిన విషయం తెలిసిందేనని అందులో భాగంగా ఈ చెక్కనగిస కేంద్రం నిర్వాహకులు కొనుగోలు చేసిన యంత్రాలను పరిశీలించామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ సమద్ పాల్గొన్నారు.

కరటంపాడు విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : నెల్లూరుకి చెందిన అమీర్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా చిల్డ్రన్ ఆర్ట్ కాంపిటేషన్ చిత్రలేఖన పోటీలలో కరటంపాడు జెడ్‌పి హైస్కూలుకు చెందిన ఏడుగురు విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తోట.శ్రీనివాసులు, ఇతర ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తోట.శ్రీనివాసులు, పాఠశాల డ్రాయింగ్ మాస్టర్ జి.బాబురావులు తమ పాఠశాల విద్యార్థులు ఈ బంగారు పతకాలు సాధించిన విషయంపై మాట్లాడుతూ కరటంపాడు హైస్కూల్ నుండి అమీర్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో మొత్తం 55 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో ఏడుగురికి బంగారు పతకాలు లభించాయన్నారు. మిగిలిన 48 మందికి ప్రశంసాపత్రాలు లభించాయంటూ సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అకాడమీ వారు ఇచ్చిన బంగారు పతకాలను ప్రశంసా పత్రాలను అందజేశారు. బంగారు పతకాలు సాధించిన ఏడుగురు విద్యార్థులు పదో తరగతి విద్యార్థిని అమూల్య, 9వ తరగతి విద్యార్థిని మేఘన, 8వ తరగతి చెందిన నందిని, 7వ తరగతికి చెందిన లోకేష్, కృష్ణ తేజ, 6వ తరగతి చెందిన సింధు, ఆసిఫా లు బంగారు పతకాలు సాధించారు. పోటీలలో బంగారు పతకం లభించడంతో విద్యార్థులు అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు.

4న ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి ఐ.సి.డి.ఎస్., ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 4న ఇంటర్వ్యూలు జరుగుతాయని సిడిపిఒ పద్మజ లావణ్య మంగళవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు కొండాపురం ఐసిడిఎస్ కార్యాలయంలో హాజరుకావాలన్నారు. అభ్యర్థులు తమ వెంట ఒరిజినల్ సర్టిఫికెట్లు ఒక సెట్ జెరాక్స్, విద్యార్హతలు పుట్టిన తేదీ వయస్సు ధృవీకరణలు తహశీల్దార్‌తో జారీ చేయబడిన కులం నివాస ధృవీకరణ పత్రం, ఇంటర్వ్యూ కాల్ లెటర్ ఇతర అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లు, గ్రామ, వార్డు సచివాలయం ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో అప్లై చేసుకున్న దరఖాస్తులను రశీదులు తప్పనిసరిగా అన్నారు. ముఖ్యంగా మాస్కులు శానిటైజర్ తప్పనిసరిగా ధరించాలన్నారు.

పంట నమోదును పూర్తి చేయాలి

ప్రజాశక్తి-సీతారామపురం : పంట నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఉదయగిరి ఎడిఎ బాలాజీనాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సీతారామపురం, సింగారెడ్డి పల్లి, పొలంగారిపల్లి, మారంరెడ్డిపల్లి, పబ్బులేటిపల్లి, బాలాయపల్లి రైతు భరోసా కేంద్రాల పరిధిలోని వరి పంట సూపర్ చెక్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. వరి పంటపై ఎప్పటికప్పుడు మెళకువలను రైతులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎఇఒ నారాయణ, విఆర్ఒ ఖాజా, విఎఎలు, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఇసుక అక్రమ రవాణా

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : అక్రమ రవాణా చేసే ట్రాక్టర్లపై ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం అనే చెప్పాలి. అక్రమ ఇసుక ట్రాక్టర్లను కట్టడి చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం. ఆత్మకూరు మండలం గండ్లవీడు బొగ్గేరు నుండి ఇసుక మాఫియా రెచ్చిపోతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. ఇతర మండలాలకు చెందిన అక్రమార్కులు ఇసుకను తరలిస్తున్నారు. పదుల సంఖ్యలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇష్టానుసారంగా బొగ్గేరులో తవ్వకాలు జరుగుతున్నాయి. వరదల సమయంలో తమ పంట పొలాలు నీట మునిగి పోతాయని గగ్గోలు పెడుతున్నారు. ఇక చేసేది ఏమీ లేక బొగ్గేరు నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్న క్రమంలో అక్రమార్కులను స్థానిక రైతులు అడ్డుకోవడంతో అక్కడి నుండి అక్రమార్కులు పరారయ్యారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక మాఫియా కట్టడికి చర్యలు తీసుకోవాలని అలాగే తమ పొలాలను కాపాడాలని రైతులు కోరుకుంటున్నారు.

మార్చి ఆఖరుకు పని పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కొడవలూరు : మార్చి ఆఖరుకల్లా ప్రతీ ఉపాధి కూలీ వంద రోజుల పని పూర్తి చేసుకోవాలని డ్వామా ఎపిడి ఎం.మృదుల సూచించారు. కొడవలూరులో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధి కూలీలకు పలు సూచనలు చేశారు. ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం ఏడాదిలో వంద రోజుల పని కల్పిస్తోందన్నారు.

'దోపిడీ పోవాలి-అభివృద్ధి కావాలి'

ప్రజాశక్తి-కావలి

"ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక" ఆధ్వర్యంలో కావలి అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం "దోపిడీ పోవాలి-అభివృద్ధి కావాలి" సేవ్-కావలి అని నాయకులు నినదించారు. అందుకు సంబంధించిన కరపత్రంను ఆవిష్కరించారు. అనంతరం కావలి పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేదిక నాయకులు పి.పెంచలయ్య (సిపిఎం) మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో దోపిడీ సఫలం, అభివృద్ధి విఫలమైందన్నారు. గత 4సంవత్సరాల్లో కావలి నియోజక అభివృద్ధి ఆవగింజంతైనా లేదని, దోపిడీ మాత్రం హిమాలయాల అంత ఎత్తు ఉందన్నారు. గత ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తయిన అమృత పథకం, రోడ్లు, కాలువలు, మురుగునీటి శుద్ధి కేంద్రం వంటి పనులు కూడా పూర్తి చేయలేని కావలి ఎంఎల్ఎ అసమర్థ పాలన చేస్తున్నారన్నారు. కావలి మున్సిపాలిటీని అవినీతికి కేంద్రంగా అభివృద్ధి చేశారని ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీని అడ్డం పెట్టుకొని, ఉద్దేశపూర్వకంగా కౌన్సిల్ లేకుండా కేవలం తన పెత్తనం మాత్రమే ఉండేలా




మాట్లాడుతున్న సిపిఎం నాయకులు పి.పెంచలయ్య

ఎంఎల్ఎ చేశారన్నారు. అవసరాలను ఆసరాగా చేసుకుని అవినీతికి గేట్లు బార్ల తీసి అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని విమర్శించారు. మున్సిపాలిటీలో పనులు చేయించుకోలేక ముడుపులు ముట్ట చెప్పలేక కావలి పట్టణ ప్రజల జీవితాలు ఛిద్రం అయ్యాయన్నారు. కనీసం పారిశుధ్య పనులు కూడా సరిగ్గా జరగడం లేదని, పందులు కుక్కల దాడులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అమృత పథకం కింద మంజూరైన వాటర్, ట్యాంకులు పైపులైన్లు నిరుపయోగంగా మార్చారన్నారు. మున్సిపాలిటీ అధికారులు అవినీతికి పాల్పడుతూ పట్టణంలో అక్రమ నిర్మాణాలకు, పార్కింగ్ లేని షాపింగ్‌మాల్స్‌కు అనుమతులు ఇస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. వేదిక నాయకులు మాట్లాడుతూ తుమ్మలపెంట తాళ్లపాలెం బట్లదిన్నె రోడ్లకు మోక్షం లేదని అన్నారు. పెద్దపవని ఫ్లైఓవర్ బ్రిడ్జి పూర్తిగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గం అక్రమ గ్రావెల్, అక్రమ లేఅవుట్లకు కేంద్రంగా మారిందన్నారు. దోపిడీ ఉందనీ, అవినీతి జరుగుతుందని స్వయంగా ఎంఎల్ఎనే ఒప్పుకోవడం గమనార్హం అని దుయ్య బట్టారు. సహజ వనరుల దోపిడీ గురించి ఎంఎల్ఎను నిలదీయాలని కోరారు. కాంగ్రెస్ చింతాల వెంకట్రావు, టిడిపి నాయకులు జ్యోతి బాబురావు, సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు కే నరసింహం, న్యూ డెమోక్రసీ నాయకులు కరవది భాస్కర్, జనసేన నాయకులు పొబ్బ సాయి, సిపిఐ ఎంఎల్ నాయకులు లక్ష్మిరెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు పసుపులేటి మహేష్, ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ హఫీజ్, మహిళ నాయకురాలు శ్యామల, దావులూరి దేవకుమార్, జన చైతన్య వేదిక నాయకులు ప్రవీణ్, జనసేన నాగార్జున, రిషి, తదితరులున్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కావలి



కమిషనర్ బి.శివారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

కావలి మున్సిపాలిటీ 4వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉద్దేశపూర్వకంగా కార్మికులను విధులలో రకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నందున ఆయనపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు మంగళవారం కమిషనర్ బి.శివారెడ్డికి అర్జీ అందజేశారు. అనంతరం సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్ మాట్లాడుతూ 4వ డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఉద్దేశపూర్వకంగానే కార్మికులను పనులలో ఇబ్బందులు పెడుతూ తరచుగా మహిళలు అనికూడా చూడకుండా ట్రాక్టర్లకు విధులకు పంపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. అంతేకాకుండా సెలవు రోజులలో కూడా కార్మికులతో పనులు చేయించుకొని కార్మికులకు అవసరమైన రోజు సెలవడిగితే ఇవ్వడం లేదన్నారు. ముఖ్యంగా పండగ సెలవులు ఉన్నప్పటికీ ఆ సెలవులు కూడా కార్మికులు ఇవ్వమని అడిగితే మీకు అసలు సెలవులే లేవంటూ బెదిరిస్తున్నాడన్నారు. ఈ విషయాన్ని కార్మికులు ప్రశ్నిస్తే రకరకాలుగా రోజు పనులలో ఇబ్బందులు పెడుతున్నాడన్నారు. ఆయన గత రెండు నెలల క్రితం ఇలాగే వ్యవహరిస్తే, అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అయినా ఆయనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఇప్పటికైనా కమిషనర్ వెంటనే ఆయన పైన తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొని వెళ్తామని, పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.కృష్ణయ్య, యూనియన్ నాయకులు తురక శీనయ్య, బిరదల మహేష్, జలదంకి బాబు, ఒంగోలు రమేష్, పాముల సీనయ్య, పరుసు చిన్నమ్మ, తదితర కార్మికులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సోమవారం విజయవాడలోని ఎపి సెక్రటరియేట్‌లో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, మండల కన్వీనర్లతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం మండలం సోమేశ్వరస్వామి ఆలయానికి రూ.1.50కోట్లు, దేపూరు గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి రూ.23లక్షలు నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంజూరు చేయించడంపై ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 2020లో వచ్చిన భారీ వరదల కారణంగా ఎంతో ప్రాచీన చరిత్ర కలిగిన సోమేశ్వరాలయం ధ్వంసం కావడంతో మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి ఆలయాన్ని పునర్నిర్మాణం కోసం ముఖ్యమంత్రికి విన్నవించారు. కార్యక్రమంలో ఎంపిపిలు కేత వేణుగోపాల్ రెడ్డి, పద్మజారెడ్డి, మండల కన్వీనర్ జితేందర్ రెడ్డి, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, వైసిపి నాయకులు శ్రీనివాస్ నాయుడు, వల్లభనేని రాజేంద్రనాయుడు, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, సాన వేణుగోపాల్ రెడ్డి, పులిమి రమేష్‌రెడ్డి తదితరులున్నారు.

స్కానింగ్ సిస్టం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి రాజీవ్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో మంగళవారం అల్ట్రా సౌండ్ స్కానింగ్ సిస్టమ్‌ను ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్య, వైద్యంకు, ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, అలాగే అర్బన్ హెల్త్ సెంటర్‌లో కాన్పులకు వచ్చే మహిళలకు కాన్పు అయిన తరువాత రూ.5వేలు ఆర్థికసాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. పాతఊరు ప్రజలందరూ ఈ వైద్య సేవలు వినియోగించుకోవాలని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జనిగిర్ల మహేంద్ర యాదవ్, మాజీ కౌన్సిలర్ కలగయ్య, సాహుల్, కుందుర్తి కామయ్య, కామరాజు, పుత్తూరు నాగచారి, కమ్మర్ బాబు, నాయకులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ విజయభాస్కర్‌రావు అధ్యక్షతన నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా మండలానికి మంజూరైన 1172 ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులకు డేటా ఆన్‌లైన్‌లో ఏ విధంగా రిజిష్టర్ చేయాలనే అంశంపై పంచాయతీ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ రాజారావు, వర్క్ఇన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి-కావలి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కావలి సిపిఎం నాయకులు

స్థానిక 22 వార్డు వెంగళరావు నగర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం పిడిఎఫ్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర రెడ్డిని గెలిపించాలని సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఓటర్లను కలిసి మీగడ వెంకటేశ్వరరెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరారు. అనంతరం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై, నిరుద్యోగుల కోసం ప్రజా సమస్యలపై ఉద్యోగ భద్రతపై, కనీస వేతనాలు, ఇంకా ప్రజా కార్మిక ఉద్యోగులు నిరుద్యోగులకు సమస్యలపై మాట్లాడే పిడిఎఫ్ తరపున పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్ల రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.కిష్టయ్య, కె.చెన్నయ్య, పి.పెంచలనరసింహం, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా జాతీయ సెమినార్

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.ఎం. సుందరవల్లి

కావలి పట్టణంలోని విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం కళాశాలలోని జంతుశాస్త్ర విభాగంలో డాక్టర్ ఎం.సుశీల, అసిస్టెంట్ ప్రొఫెసర్, నిర్వహణలో జీవ వైవిధ్యం, సంరక్షణ (ఐఇసిబి - బిటిసి, జి.ఎస్.యు.బి -2023)పై 30, 31వ తేదీల్లో జాతీయ సదస్సు విజయవంతంగా నిర్వహించారు. ఈ సదస్సుకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎం.సుందరవల్లి, ముఖ్య అతిథిగా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.రామచంద్రారెడ్డి విశిష్ట అతిథిగా ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చిలుమూరు శ్రీనివాసరావు విచ్చేశారు. కార్యక్రమంలో జీవ వైవిధ్యంపై అవగాహన కల్పిస్తూ ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎం.సుందరవల్లి సంరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సదస్సులో భాగంగా పక్షుల సంరక్షణ స్థలమైన నేలపట్టుకు క్షేత్రపర్యటనకు సదస్సులో పాల్గొన్న సభ్యులను, విద్యార్థులను తీసుకువెళ్లారు.

చట్టాలపై అవగాహన కలిగుండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి :



మాట్లాడుతున్న ఎంపిడిఒ

ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే సమాజంలో సమానత్వం కలిగి అంటరాని తనాన్ని అరికట్టొచ్చని ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొండాయ పాలెం పంచాయతీ వీరారెడ్డి పల్లి ఎస్‌సి కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో జరిగే ప్రతి విషయంపై సంబంధిత అధికారులకు సమస్యను వెంటనే తెలపాలని వెంటనే సమస్యను పరిష్కరించు కోవాలన్నారు. గ్రామంలో తలెత్తే సమస్యలపై వెంటనే సంబంధిత అధికారులకు తెలియపరిస్తే శాఖల అధికారులు వెంటనే స్పందిస్తారన్నారు. అనంతరం ఎఎస్‌డబ్ల్యూఒ ఆదిలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఆడపిల్లల చదువులు ముఖ్యమని ప్రతిఒక్కరూ చిన్నారులను విద్యను అందించాల న్నారు. కార్యక్రమంలో ఆర్ఐ విజయ్ భాస్కర్, కార్యదర్శి నాగూర్‌బీ, విఆర్ఒ వెంకటరమణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాకు వెంకటయ్య

గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-సీతారామపురం

రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తీసుకురావాలని జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పాలెంగారిపల్లి గ్రామ వద్ద కల్లాలలో ఉన్న పంటను మొక్కజొన్న పంటను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాలలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందాల చట్టం తీసుకు రావాలన్నారు. ఉదయగిరి నియోజకవర్గం లోని రైతులు ఈ సీజన్లో పండించిన మొక్కజొన్న మినుము సజ్జ వంటి పంటలు కళ్లల్లోకి వస్తుందన్నారు.

డిఎల్‌డిఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి

సచివాలయ సిబ్బంది క్రమశిక్షణ కలిగి ఉండాలని ఆత్మకూరు డిఎల్‌డిఒ టి.రమణయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొండాయపాలెం తిరుములపురం సచివాలయం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది 100 శాతం బయోమెట్రిక్ 10:30గంటల లోపు వేయాలన్నారు. కార్యాలయంలో అందించే సర్వీసులపై దృష్టి పెట్టాలని క్రమశిక్షణ ముఖ్యంగా అవసరమని హెచ్చరించారు. అనంతరం తిరుమలపురం సచివాలయంలో సిబ్బంది నూతన భవనంలో చేరికపై వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అలాగే సచివాలయం బాడుగపై సర్పంచ్‌తో చర్చించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, మండల కో-ఆర్డినేటర్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

ఘనంగా వివేకానంద జయంతి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట శాఖా గ్రంథాలయంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువ జన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, వెటర్నరీ సిబ్బంది, కాలేజీ విద్యార్థులు, న్యూమస్మాటిస్ట్ వాయిజ్, లైబ్రేరియన్ శ్రీనివాసరాజు, తదితరులున్నారు.

గంగిరెడ్డిపల్లి పాఠశాలలో ఎంఇఒ తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంపిపిఎస్ గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ షేక్ మస్తాన్‌వలీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతుల వారీగా విద్యార్థుల నైపుణ్యాలు సామర్థ్యాలను పరిశీలించి ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల వర్క్ బుక్‌లను పూర్తి చేసే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన గుణాత్మక బోధన చేయాలని, తరగతి గదులు, పాఠశాల చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉండేవిధంగా ప్రధానోపాధ్యాయులు ఆయాకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. మధ్యాహ్న భోజన నిర్వాహకుల హాజరు పట్టీలను పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు కలిసి రుచి చూస్తూ విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరంగా ఉండే విధంగా తల్లిదండ్రుల కమిటీ వారు పర్యవేక్షణ చేస్తూ ఉండేవిధంగా తల్లిదండ్రుల కమిటీ వారికి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సివిల్ రైట్స్ డే

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి సివిల్స్ రైట్స్ డే ద్వారా పరిష్కరిస్తున్నట్లు ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. మండలంలోని రామస్వామిపల్లి ఎస్‌టి కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఇచ్చిన ఈ సమావేశంలో కాలనీవాసులు పాల్గొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాలనీలో మంచి నీటిపైపు లైనూ కొత్తది ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరగా పంచాయతీ ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ గ్రామ సర్పంచ్‌కు సూచించారు. కాలనీవాసులకు సంబంధించిన శ్మశాన వాటికకు స్థలం మంజూరు చేయాలని డిప్యూటీ తహశీల్దార్ రాజేష్‌ను కోరగా స్థల ఏర్పాటుకు విఆర్‌ఒను సర్వే చేయాలని సూచించారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు విఆర్ఒ, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రోడ్డు ప్రయాణం



ప్రజాశక్తి-వరికుంటపాడు

ఇది గ్రావెల్ రోడ్డు కాదండోయ్.. సాక్షాత్తు తారు రోడ్డే కానీ పాలకులు కానీ అధికారులు కానీ పట్టించుకోలేదు. దీంతో ఆ రోడ్డు ప్రయాణం నరకప్రాయంగా ఉంది. ఇది ఎక్కడో కాదండి వరికుంటపాడు మండలం విలువూరు సమీపంలో ఈ దుస్థితి నెలకొంది. పామూరు నుంచి ఉదయగిరి వయా (పెద్దిరెడ్డిపల్లి) వెళ్లే రోడ్డు నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణం సాగిస్తుంటారు ద్విచక్ర వాహనదారులు ఆటోవాల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది నిత్యం ప్రమాదాలు చోటుచేసుకునే గాయాల పాలవుతున్నారు. రాత్రి సమయంలో రోడ్డు బాగుందని వెళ్తున్న ద్విచక్ర వాహనదారులు బోల్తాపడి ప్రాణాల కూడ మీదకు తెచ్చుకుంటున్నారు. ఈ రహదారిపై విరువూరు, కృష్ణంరాజుపల్లి, నార్త్ కొండయ్యపాలెం, పెద్దిరెడ్డిపల్లి, తోటల చెరువుపల్లి, పామూరుపల్లి, మహుందాపురం, ఎర్రంరెడ్డిపల్లి, ఇసుకపల్లి, తదితర పంచాయతీల చెందిన ప్రజలు వివిధ పనులపై నిత్యం పామూరుకు రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలు గ్రామస్తులు కోరుతున్నారు.

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు : భారతీయ ఉద్యానవన పరిశోధనా సంస్థ, బెంగళూరు, కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు వారు సంయుక్తంగా హరిజన, గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా ఉద్యానవన పంటల సాంకేతికపై మంగళవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ జి.ఎల్.శివ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ రైతులందరూ సాంకేతికతపై అవగాహన కలిగి ఉండి, శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని, ఈ ఉప ప్రణాళికలో భాగంగా ఇస్తున్న ఇన్పుట్స్ ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ టి హెచ్ సింగ్ మాట్లాడుతూ ఐఐహెచ్ఆర్‌లో దీర్ఘకాలికంగా కూరగాయలు, ఉద్యానవన పంటలు పరిశోధనలు జరుపుతున్నారని, ఇప్పటి వరకు దాదాపుగా 143 రకాల కొత్త వంగడాలను విడుదల చేశారన్నారు. శాస్త్రవేత్త డాక్టర్ నరేష్ మాట్లాడుతూ వైరస్ తెగుళ్లను తట్టుకునే కొత్త రకం మిరప వంగడాలను రైతులు సాగు చేయాలని సూచించారు. మిరప పంటను వైరస్ బారినుండి కాపాడటానికి సమగ్ర సస్య రక్షణ పద్ధతిని అవలంబించాలని తెలి. ఈ ఉప ప్రణాళిక నెల్లూరు జిల్లా రైతు సోదరులకు వినియోగ పడేలా నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ జి.నారాయణ స్వామి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ సుజాత రైతులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ డి.విజయకుమార్ నాయక్, డాక్టర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి, పంటల తెగుళ్లు, పోషకాల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐఐహెచ్ఆర్ డాక్టర్ సింగ్, డాక్టర్ నరేష్ రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని అనంతసాగరం 1, అనంతసాగరం 2, సోమశిల గ్రామాల రైతు భరోసా కేంద్రాలలో రైతు శిక్షణ కేంద్రం, నెల్లూరు వారి ఆధ్వర్యంలో రైతులకు వివిధ పంటల యాజమాన్య పద్ధతులు, పురుగులు తెగుళ్ల యాజమాన్యంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బిఎస్ చక్రవర్తి, డిఆర్‌సి అగ్రికల్చర్ ఆఫీసర్, డాక్టర్ ఎంసి ఓబయ్య, డాట్ సెంటర్ కోఆర్డినేటర్ నెల్లూరు, మైమున్నీసా, యశోద, కీర్తన ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.